Dear brothers:  Assalam alaikum (Peace be on you)

The translation page was originally designed for print and therefore it was occupying a smaller area of a given page.   To make it easy to read in Adobe reader, I have cropped the sides.  While printing, make sure to select “Fit to page margins” for **Page Scaling**.  And uncheck **:”Auto Rotate and Center”** and uncheck : **“Choose paper source by pdf page size”.**  This is shown below in “Page handling” box.



The original page appeared like this:



After the cropping, the page is:





مَا مِن شَفِيعٍ إِلَّا مِنۢ بَعۡدِ إِذۡنِهِۦۚ ذَٰلِكُمُ ٱللَّهُ رَبُّكُمۡ فَٱعۡبُدُوهُۚ أَفَلَا تَذَكَّرُونَ ٣

إِلَيۡهِ مَرۡجِعُكُمۡ جَمِيعٗاۖ وَعۡدَ ٱللَّهِ حَقًّاۚ إِنَّهُۥ يَبۡدَؤُاْ ٱلۡخَلۡقَ ثُمَّ يُعِيدُهُۥ لِيَجۡزِيَ ٱلَّذِينَ ءَامَنُواْ وَعَمِلُواْ ٱلصَّٰلِحَٰتِ بِٱلۡقِسۡطِۚ وَٱلَّذِينَ كَفَرُواْ لَهُمۡ شَرَابٞ مِّنۡ حَمِيمٖ وَعَذَابٌ أَلِيمُۢ بِمَا كَانُواْ يَكۡفُرُونَ ٤

هُوَ ٱلَّذِي جَعَلَ ٱلشَّمۡسَ ضِيَآءٗ وَٱلۡقَمَرَ نُورٗا وَقَدَّرَهُۥ مَنَازِلَ لِتَعۡلَمُواْ عَدَدَ ٱلسِّنِينَ وَٱلۡحِسَابَۚ

వ్యవహారాలను నడుపుతున్నాడు. ఆయన అనుమతి లేకుండా, సిఫారసు చేయగలవాడు ఎవ్వడూ లేడు.[1] ఆయనే అల్లాహ్! మీ పోషకుడు (ప్రభువు). కావున మీరు ఆయననే ఆరాధించండి. ఏమీ? మీరు హితోపదేశం స్వీకరించరా?

4. ఆయన వైపునకే మీరందరూ మరలి పోవలసి ఉంది. అల్లాహ్ వాగ్దానం నిజమైనది. నిశ్చయంగా, ఆయనే సృష్టిని మొదట సరిక్రొత్తగా ప్రారంభించాడు. మరల ఆయనే దానిని ఉనికిలోకి తెస్తాడు. ఇది విశ్వసించి సత్కార్యాలు చేసే వారికి న్యాయమైన ప్రతిఫలమివ్వటానికి. మరియు సత్యాన్ని తిరస్కరించిన వారికి - వారు సత్యాన్ని తిరస్కరిస్తూ ఉండినందుకు - త్రాగటానికి సలసల కాగే నీళ్ళు మరియు బాధాకరమైన శిక్ష ఉంటాయి.

5. ఆయనే, సూర్యుణ్ణి (ప్రకాశించే) దీపంగానూ మరియు చంద్రుణ్ణి వెలుగును (ప్రతిబింబింపజేసే) దానిగానూ చేసి, దానికి (పెరిగే-తరిగే) దశలు నియమించాడు.[2] దాని ద్వారా మీరు సంవత్సరాల మరియు

1. అల్లాహ్ (సు.తా.) అనుమతి లేకుండా సిఫారసు చేయగలవాడు ఎవ్వడూ లేడు. అల్లాహ్ (సు.తా.) వారి కొరకే సిఫారసు చేయటానికి అనుమతినిస్తాడు. ఎవరి కొరకైతే ఆయన (సు.తా.) ఇష్టపడతాడో: అంటే షిర్క్ చేయకుండా, విశ్వాసులై, అల్లాహ్ విధులను పాటిస్తూ అనుకోకుండా పాపాలు చేసిన వారి కొరకు మాత్రమే. ముష్రికీన్లు భావించినట్లు: 'వారు ఆరాధించేవి, తమను అల్లాహ్ (సు.తా.) శిక్ష నుండి తప్పించటానికి, అల్లాహ్ (సు.తా.) వద్ద, తమ సిఫారసు చేస్తాయి.' అనే తప్పుడు ఊహలను ఈ ఆయత్ మరియు ఇలాంటి ఎన్నో ఆయతులు ఖండిస్తున్నాయి. షిర్క్ (అల్లాహ్‌తో ఇతరులను సాటి కల్పించటం) ఎన్నటికీ క్షమించబడని మహా పాపం. ముష్రికీన్ల గమ్యస్థానం - వారెన్ని పుణ్యకార్యాలు చేసినా - నరకం మాత్రమే. చూడండి, 2:255, 19:87, 20:109, 21:28, 34:23 మరియు 53:26.

2. సూర్యుని ప్రకాశం స్వంతమైనది. ఏ విధంగానైతే దీపపు వెలుగో. చంద్రుని వెలుగు ప్రతిబింబింపజేయబడిన సూర్యుని వెలుగు. చంద్రునిలో తన స్వంత వెలుగు లేదు.

The following setting were applied for cropping:

